రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.27, వంకాయ రూ.35, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.28, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.38, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.13, క్యారెట్ రూ.43, దొండ రూ.40, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.33, దోసకాయ రూ.18, సొరకాయ రూ.13, పొట్లకాయ రూ.15, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.45, చామగడ్డ రూ.23, మునగ రూ.65, కందగడ్డ రూ.35, బీట్‌రూట్ రూ.23, కీర రూ.18, బీన్స్ రూ.55, క్యాప్సికమ్ రూ.50. ఈ ధరలు బుధవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

దరఖాస్తుల ఆహ్వానం

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్ మండల పరిధిలోని నూతనంగా ఎంపికైన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో ఇన్‌స్ట్రక్చర్స్–2, ఆయా–2 ఉద్యోగాల ఎంపికకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఇన్‌స్ట్రక్చర్స్‌కు ఇంటర్, ఆయాకు 7వ తరగతి అర్హత ఉండాలన్నారు. మండల పరిధిలో ప్రీప్రైమరీకి ఎంపికైన పాఠశాలలు ప్రాథమిక పాఠశాల చంపాపేట, పాథమిక పాఠశాల భూపేష్‌గుప్తా నగర్ ఎంపికైందని ఈ నెల 9వ తేదీలోగా ఎంఈఓ కార్యాలయం సరూర్‌నగర్‌లో దరఖాస్తులను అందజేయాలన్నారు.

రేపు వాహనాల వేలం

మలక్‌పేట: మలక్‌పేట ఆబ్కారీ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం వేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ నరేందర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మలక్‌పేట సోహెల్ హోటల్ ఎదురులైన్ జడ్జెస్ కాలనీలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 4న వేలం పాట కొనసాగుతుందన్నారు. టాటా ఇండికా కారు, రోడ్డు మీదనడపదగని (స్క్రాప్) హీరో ప్లెజర్ రెండు వాహనాలకు వేలం వేస్తున్నామన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం లాంటిదని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంకాలనీకి చెందిన రమేశ్‌కు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన ఎల్‌ఓసీ చెక్కును మంగళవారం ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. అర్హులంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

నిమజ్జనాలకు ప్రత్యేక ఏర్పాట్లు



బేబీ పాండ్‌ను పరిశీలిస్తున్న లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: మూడు అడుగుల లోపు వినాయక విగ్రహాల నిమజ్జనానికి బేబీ పాండ్‌లను ఏర్పాటు చేశామని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్‌లో ఏర్పాటు చేసిన బేబీ పాండ్‌ను మంగళవారం ఆయన ఈఈ రమేష్‌బాబుతో కలిసి పరిశీలించారు. అనంతరం లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. నిమజ్జనాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ దామోదర్ రావు, ఏఈ కార్తీక్, కాలనీసభ్యులు సాంబశివ రావు, బాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజనేయులు, సూర్యనారాయణ పాల్గొన్నారు.



వాసవి కాలనీలో గణేష్ పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా



వినాయక పూజల్లో పాల్గొన్న డీసీపీ చైతన్యకుమార్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు



సాయినగర్ రోడ్డు నంబర్-1 సాయి నిలయం అపార్ట్‌మెంట్‌లో..



గౌడ బస్తీలో..

పార్వతీతనయా.. పాహిమాం

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో వినాయక ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆయా మండపాల్లోని బొజ్జ గణపయ్యలను భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలు మండపాల వద్ద అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారుతున్నాయి.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



అన్నదాన దాతలను సన్మానిస్తున్న జగదీశ్, కిరణకుమార్



అన్నదానం చేస్తున్న ఏసీపీ సుబ్బారామిరెడ్డి



మూసారంబాగ్ యువశక్తి అసోసియేషన్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పూజలు



హయత్‌నగర్ కొలను శివారెడ్డికాలనీలో గణపతి హోమంలో పాల్గొన్న కాలనీవాసులు



మన్సూరాబాద్ శైలజాపురికాలనీలోని దివ్యాంగుల ప్రభుత్వ వసతిగృహం వద్ద



ఓల్డ్‌మలక్‌పేట సాయి గణేష్ భవన్‌లో ఏర్పాటు చేసిన మండపంలో పూజల్లో పాల్గొన్న కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి



సింగరేణి కాలనీలో త్రిశూల్ యూత్ అసోషియేషన్ ప్రతినిధులు



లక్ష్మీనగర్ కాలనీ మండపంలో..



నాగోలు గ్రామంలో వినాయక పూజలో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా



వీరన్నగుట్ట బస్తీలో ఏర్పాటు చేసిన గణనాథుడి పూజల్లో భక్తులు



పూజలో పాల్గొన్న నాగోలు సీఐ మక్బూల్ జానీని సన్మానిస్తున్న నిర్వాహకులు



వనస్థలిపురం కమలానగర్‌లో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి



వనస్థలిపురం గణేష్ దేవాలయంలో..



కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయ ప్రాంగణంలోని లడ్డూను రూ.2.80 లక్షలకు సొంతం చేసుకున ఆలయ ధర్మకర్త ఎనుముల రవీందర్‌రెడ్డి



రాక్‌టౌన్‌కాలనీలోని రాక్‌టౌన్ రాజమహాల్ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను రూ.2.80 లక్షలకు సొంతం చేసుకున్న నర్సిని సౌమ్య కార్తిక్ దంపతులు దంపతులు



బృందావన్ మెడోస్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను రూ.70 వేలకు సొంతం చేసుకున్న అరుణ్‌కుమార్, యామిని దంపతులు



లడ్డూను సొంతం చేసుకున్న చంచల్‌గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్‌కు తన బృందంతో కలిసి లడ్డూ అందజేస్తున్న యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి

తెలంగాణ జట్టు క్రీడాకారుల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

మన్సూరాబాద్: ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకుగ్వాలియర్‌లో జరిగే 9వ జాతీయ వీల్‌చైర్ బాస్కెట్‌బాల్ పోటీలకు తెలంగాణ జట్టును ప్రకటించారు. 12 మంది క్రీడాకారుల్లో 8 మంది ఎల్‌బీనగర్‌కు చెందిన దివ్యాంగుల హాస్టల్ విద్యార్థులు ఎంపిక కావటం విశేషం. మన్సూరాబాద్ శైలజాపురికాలనీలోని దివ్యాంగుల ప్రభుత్వ హాస్టల్ నుంచి శివానాయక్, రాహుల్, చంపాపేట దివ్యాంగుల ప్రభుత్వ హాస్టల్ నుంచి దరావత్ సురేష్, గుండ్యానాయక్, శివానాయక్, కర్మన్‌ఘాట్‌లోని దివ్యాంగుల ప్రభుత్వ హాస్టల్ నుంచి కోటేశ్వరనాయక్, సాగర్ రింగ్‌రోడ్డు ప్రాంతంలో నివాసముంటున్న శంకర్‌బాబు, బన్నీ తెలంగాణ జట్టుకు ఎంపికయ్యారు.

స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

చాదర్‌ఘాట్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తరహా దివ్యాంగులకు కూడా ప్రత్యేక రిజర్వేషన్ తీసుకురావాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్, ఉపాధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీలు వికలాంగులను చిన్న చూపు చూస్తున్నాయని సమాజంలో గౌరవ ప్రదంగా జీవించడానికి దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి పాలకులు తమ చిత్త శుద్ధిని చాటుకోవాలన్నారు.

ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

లింగోజిగూడ: కాలోజీ నారాయణరావు జయంతి ఉత్సవాల్లో భాగంగా లింగోజిగూడ డివిజన్ పరిధి శాతవాహనగర్‌లో కాలనీ యువజన విభాగం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ అడిట్ శాఖ సంచాలకులు మార్తినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు తెలంగాణ భాషా, సంస్కృతిని తెలిపేలా పాఠశాలలో బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం సలహాదారులు వై.భరత్‌కాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జోహార్.. వైఎస్సార్

పేదల సంక్షేమానికి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు.

–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



డీఆర్‌డీఎల్ కాలనీ వైఎస్సార్ చౌరస్తాలో నివాళి అర్పిస్తున్న శశిధర్‌రెడ్డి



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



కొత్తపేట్ చౌరస్తాలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న లింగల కిషోర్‌గౌడ్



చిత్ర లేఅవుట్‌లోని వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపేందర్‌రెడ్డి



వైఎస్సార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

వసతుల కల్పనకు కృషి



బస్తీవాసులతో మాట్లాడుతున్న పవన్‌కుమార్

నాగోలు: కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ శ్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పిస్తానని కార్పొరేటర్ పవన్‌కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం మోహన్‌నగర్ శ్మశాన వాటిక అభివృద్ధి పనులపై బస్తీవాసులతో సమావేశం నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని మోహన్‌నగర్ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ. 34 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. చాలా ప్రాంతాల్లో శ్మశానవాటికలు అధునాతనంగా తీర్చబడ్డాయని కొత్తపేట (మోహన్‌నగర్) శ్మశాన వాటికలో మాత్రం ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. బస్తీవాసులు సూచనల మేరకు పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన ప్రారంభిస్తామన్నారు.

పార్కులను అభివృద్ధికి చేస్తాం



స్థానికులతో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం: డివిజన్ పరిధి ఎఫ్‌సీఐ కాలనీలో చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎఫ్‌సీఐ కాలనీ, వనస్థలిపురం బీకేఎస్ గ్రౌండ్, శ్రీనివాసపురం కాలనీల్లో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీకేఎస్ గ్రౌండ్, శ్రీనివాసపురం కాలనీలోని పార్కును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

పెన్షన్ సౌకర్యం కల్పించాలి

నాంపల్లి: వయోధిక పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం సీనియర్ జర్నలిస్టులు మాసబ్‌ట్యాంక్‌లోని సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఇతర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ఇస్తున్న పెన్షన్ ఇతర సదుపాయాల గురించి వివరించారు. ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తర్వుల ప్రతులను ఆమెకు అందజేశారు.